ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.08.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన పలు విషయాలపై టెలిఫోన్ లో చర్చలు జరిపారు.
2. వైద్య సిబ్బంది పని పరిస్థితులు, రక్షణ, భద్రత అంశాలపై సిఫార్సులు చేసేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ మొదటి సమావేశం ఈరోజు జరిగింది.
3. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఏటా 200 మెగావాట్ల సౌరవిద్యుత్ అందించేందుకు నేవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా సంస్థ అంగీకరించింది.
4. కోల్ కత్తాలోని ఆర్.జి.కర్ వైద్య కళాశాల, ఆసుపత్రి వైద్యురాలిపై అత్యాచార ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు విద్యార్థులు చేసిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. బిజెపి రేపు బంద్ కు పిలుపునిచ్చింది.

PM-Putin Talks

ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో  రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన విషయాలపై టెలిఫోన్ లో చర్చలు జరిపారు. భారత- రష్యా దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మొదలైన విషయాల్లో తీసుకోవలసిన చర్యలపై కూడా తాము సంభాషించినట్టు మోడీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. తమ ఉక్రెయిన్ సందర్శన విశేషాలను రష్యా అధ్యక్షుడికి వివరించినట్టు పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ల మధ్య సంఘర్షణకు శాంతియుతమైన ముగింపు పలకాలన్న భారతదేశ ఉద్దేశాన్ని గురించి కూడ, పుతిన్ కు వివరించినట్లు మోదీ తెలిపారు.

NSD

TASK FORCE

వైద్య సిబ్బంది పని పరిస్థితులు, రక్షణ, భద్రత అంశాలపై సిఫార్సులు చేసేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ మొదటి సమావేశం ఈరోజు జరిగింది. క్యాబినెట్ సెక్రెటరీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోం, ఆరోగ్యశాఖల కార్యదర్శులు సహా సభ్యులందరూ హాజరయ్యారు. సభ్యులు చేసిన పలు సూచనలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సజెషన్స్ టు ఎన్ టి ఎఫ్ పేరుతో  తన వెబ్సైట్లో ఏర్పాటు చేసిన జాతీయ పోర్టల్ లో దేశంలోని సంబంధిత వ్యక్తులు,సంస్థలు వైద్య సిబ్బంది రక్షణ, భద్రత మొదలైన అంశాలపై సూచనలు, సలహాలు ఇవ్వవచ్చునని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. ఆయా రాష్ట్రాల్లో వైద్య అధ్యయన సంస్థలు, ఆసుపత్రులలో ఇప్పటివరకు ఉన్న భద్రతా చర్యలకు సంబంధించి సమాచారం అందజేయాలని కూడా ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాలను కోరింది. రేపు  వీడియో

మాధ్యమం ద్వారా జరిగే సమావేశంలో రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో ఈ అంశాలు చర్చించడం జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది.

NSD

కిషన్ రెడ్డి

తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఏటా 200 మెగావాట్ల సౌరవిద్యుత్ అందించేందుకు నేవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా సంస్థ అంగీకరించింది. దీని ద్వారా వచ్చే 25 ఏళ్లలో దాదాపు 2 వేల కోట్ల రూపాయలు తెలంగాణ ట్రాన్స్‌కోకు ఆదా అవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ పథకంలో భాగంగా.. నేవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ సంస్థ 510 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని గుజరాత్ లోని కచ్ జిల్లా బిబర్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తోంది. 1,214 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ సౌర విద్యుదుత్పత్తి కేంద్రం పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. తద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి SGST రూపంలో ఆదాయం కూడా సమకూరనుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్రాజెక్టు ద్వారా గ్రీన్ ఎనర్జీలో తెలంగాణ రాష్ట్ర భాగస్వామ్యాన్ని మరింత పెంచుతుంది.

పి.ఎస్.

W.B STUDENTS RALLY

ఆర్జీకర్ వైద్య కళాశాల ఆసుపత్రి వైద్యురాలి మానభంగం, హత్య ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కోల్కతాలో విద్యార్థులు సాగిస్తున్న ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. హౌరా బ్రిడ్జి, ఫోర్ షోర్ రోడ్డు, శాంత్రో గచ్చి వద్ద విద్యార్థులు నబన్న అభిజన్,సంగ్రామీ జౌతా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు ఘర్షణలు జరిగాయి. పలుచోట్ల ఆందోళన కారులు బారికేడ్లను ధ్వంసం చేస్తూ ముందుకు సాగారు. పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు భాష్ప

వాయి గోళాలు ప్రయోగించారు. డిజిపి రాజీవ్ కుమార్, హౌరా సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ త్రిపాఠి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తాము ర్యాలీ నిర్వహిస్తామని పశ్చిమ్ బంగా ఛాత్ర సమాజ్, సంగ్రామి జౌతా మంచ్ తెలిపాయి. దానికి పోలీసులు అనుమతి నిరాకరించినా విద్యార్థులు తమ ఆందోళన కొనసాగించడంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. కాగా ర్యాలీని అణచివేసేందుకు బలగాలను వినియోగించవద్దని గవర్నర్ సివి ఆనంద బోస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

NSD

WB- BJP STUDENTS RALLY

కోల్కత్తాలో సచివాలయం వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల చర్యకు నిరసనగా రేపు ఉదయం 6 గంటల నుంచి 12 గంటల పాటు పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా బంద్ జరపాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది. ప్రజలంతా ఈ బంద్ లో పాల్గొనాలని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సుకాంత మజుందార్ కోరారు. అయితే ఈ బంద్ కు ప్రభుత్వ మద్దతు లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఎన్.ఎస్.డి.

INDIA -BRAZIL MEETING

బ్రెజిల్ అధ్యక్షతన G-20 కార్యక్రమాలు చేపట్టడానికి భారత్ పూర్తి స్థాయిలో మద్దతిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ఎస్ జై శంకర్ అన్నారు. 9వ భారత- బ్రెజిల్ సంయుక్త కమిషన్ సమావేశం ఈరోజు ఢిల్లీలో జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి భారత- బ్రెజిల్ దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృత స్థాయిలో కొనసాగుతున్నట్టు

జయశంకర్ తెలిపారు. అంతరిక్షం, రక్షణ, సైబర్ భద్రత, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయంగా ప్రగతి సాధించినట్లు విదేశాంగ శాఖ మంత్రి వివరించారు. 9వ భారత- బ్రెజిల్ సంయుక్త కమిషన్ సమావేశానికి డాక్టర్ జై శంకర్, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మారో వీరా సహాధ్యక్షత వహించారు. ప్రస్తుతం జి20 కి బ్రెజిల్ అధ్యక్ష స్థానం వహిస్తున్నది.ఈ సంవత్సరం రియో డి జెనీరో లో నవంబర్ 18, 19 తేదీల్లో జి20 శిఖరాగ్ర సదస్సు జరుగుతుంది.

NSD

MEA DELEGATION IN MALDIVES

మాల్దీవులలో మన సహకారంతో అమలు జరుగుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించేందుకు విదేశాంగ శాఖకు చెందిన ఉన్నత స్థాయి బృందం ఆ దేశంలో పర్యటిస్తున్నది. ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక సలహాదారు అనురాగ్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ బృందం - మాల్దీవుల మంత్రులు, అక్కడి ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చిస్తున్నది. భారతీయ ప్రాజెక్టుల ప్రగతిని అధ్యాయనం చేసేందుకు ఈ బృందం రేపు కూడా పలు చోట్ల పర్యటనలు జరుపుతుంది.

ఎన్.ఎస్.డి.

JITENDRA- ANUBHAV AWARDS

పదవి విరమణ చేస్తున్న, చేసిన ఉద్యోగులు సాధించిన విజయాలకు గుర్తింపుగా కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, ప్రజా సమస్యలు, పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ రేపు కొత్త ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో అనుభవ్ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం 22

మంత్రిత్వ శాఖల నుంచి వివరాలు అందగా, వాటిల్లో నుంచి విశిష్టంగా ఎంపికైన ఐదుగురికి అనుభవ్ అవార్డులు, పది జ్యూరీ ప్రశంసా పత్రాలు అందజేస్తారు. 2015 సంవత్సరంలో పింఛన్లు, పింఛన్ దారుల సంక్షేమ శాఖ అనుభవ్ పేరుతో ఆన్ లైన్ వేదికను ప్రారంభించింది. సిబ్బంది తమ పదవీకాలంలో సాధించిన విజయాలను గురించి సమర్పిస్తే, న్యాయ నిర్ణేతలు పురస్కారాలకు ఎంపిక చేస్తారు. ఇప్పటివరకు 54 అనుభవ్ అవార్డులు, తొమ్మిది జ్యూరీ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

ఎన్.ఎస్.డి.

KERALA-FILM MOHANLAL RESIGNS

కేరళలో మలయాళం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ప్రముఖ నటుడు మోహన్ లాల్ రాజీనామా చేశారు. చిత్ర పరిశ్రమలో మహిళలకు వేధింపులు తీవ్రంగా ఉన్నాయని జస్టిస్ కె. హేమ కమిటీ అందజేసిన నివేదిక దరిమిలా ఆయన ఈరోజు రాజీనామా చేశారు. మలయాళ సినీ పరిశ్రమలో మహిళల పట్ల తీవ్రమైన వివక్ష,పలు సవాళ్లు ఎదురవుతున్నాయని నివేదిక వివరించింది. ఈ నివేదిక నేపథ్యంలో మోహన్ లాల్ తన 16 మంది సభ్యుల కార్యవర్గం మొత్తంగా వైదొలిగింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, నటుడు సిద్ధిఖి లైంగిక వేధింపుల ఆరోపణల తో తన పదవికి రాజీనామా చేసిన వెంటనే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మహిళల పట్ల నేరాల పై విచారణకు ఏడుగురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి పినరై విజయన్ నేతృత్వంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

NSD

MEDICAL SENSOR

పార్కిన్ సన్ వ్యాధికి తగిన రీతి మోతాదులో మందు ఇవ్వడానికి వీలుగా కొత్త స్మార్ట్ సెన్సార్ ను భారతీయ వైద్య శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారు. స్మార్ట్ ఫోన్ ఆధారంగా పనిచేసే ఈ సెన్సార్ తక్కువ ధరలో లభించడమే కాకుండా, ఉపయోగించడం కూడా తేలిక. శరీరంలో ఎల్డోపా స్థాయిని ఖచ్చితంగా ఈ పరికరం కనిపెడుతుందని ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ తెలిపింది. ఎల్డోపా స్థాయికి అనుగుణంగా తగిన మోతాదులో ఔషధం అందించి, వ్యాధిని సమర్థంగా నియంత్రించవచ్చు.

ఎన్.ఎస్.డి.

## PM-PUTIN TALKS

Prime Minister Narendra Modi today held a telephone conversation with Russian President Vladmir Putin and exchanged perspectives on the Russia-Ukraine conflict. In a social media post, Mr Modi said that he spoke with Mr Putin and discussed the measures to further strengthen Special and Privileged Strategic Partnership. The Prime Minister added that he shared his insights from the recent visit to Ukraine. He also reiterated India’s firm commitment to support an early, abiding and peaceful resolution of the conflict.

## EVE INDIA-BRAZIL MEETING

External Affairs Minister Dr. S. Jaishankar has reiterated India’s full support for Brazil’s G-20 presidency. In his opening remarks at the 9th India-Brazil Joint Commission Meeting in Delhi today, Dr. Jaishankar appreciated Brazil’s unique initiatives centered on the theme of building just world and sustainable planet. He noted that the strategic partnership between India and Brazil which was established in 2006 has diversified over the years. Dr. Jaishankar highlighted that bilateral relations with Brazil now span a wide range of domains, including defense, space, security including cyber security, trade, and investment. He also mentioned that